పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు

తాండూరు: వార్డు గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

నవాబుపేట: చించిలిపేట గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

తాండూరు, జనవరి 22: అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం తాండూరు నియోజకవర్గంలోని తాండూరు పట్టణం, తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండల పరిధిలోని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తాండూరు మున్సిపల్ పరిధిలోని వార్డులతో పాటు పలు గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్నారు. రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారి వివరాలు వెల్లడించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ తాండూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. సీఎం ప్రత్యేక నిధులతో నియోజక వర్గం లో అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేస్తామన్నారు. పార్టీ లకు అతీతంగా ఇంటింటికి ప్రభుత్వ పథకాలు అంది స్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామ న్నా రు. ప్రస్తుతం రాని వారికి వెంటనే రేషన్‌కార్డులు, ఇంది రమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వ పథకాలను అందిస్తామని హామీ ఇచ్చా రు. కార్యక్రమంలో స్థానిక నేతలు, అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నవాబుపేట: ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన వారికి మాత్రమే అందించాలనే ఉద్దేశంతోనే గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలె యాదయ్య చించిల్‌పేటలో నిర్వహించిన సమావేశంలో వెల్లడించారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వేరే గ్రామాల్లోకి వెళ్లిన కూడా మండలాఫీసుల్లో వచ్చిన సంబంధించిన ఫారాలను తీసుకుని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నేటితో గ్రామాల్లో నిర్వహించే ప్రజా పాలన గ్రామసభలు మాత్రమే ముగిస్తాయని ఎప్పుడు కూడా మండల ఆఫీస్‌లో మాత్రం ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయరాం, ఏపీవో లక్ష్మీదేవీ, ఎంపీవో విజయ్, గ్రామస్తులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మర్పల్లి: కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్‌బుక్కుతో రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని ఏఈవో మహేశ్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని సిరిపురం రైతు వేదికలో రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా అప్లికేషన్ ఫామ్‌తో పాటు ఆధార్ కార్డు, కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ బుక్కు జిరాక్స్ (పాస్ బుక్కు రానివారు ధరణిలో రిజిస్ట్రేషన్ రోజు ఇచ్చిన డ్రాప్ బుక్కు), పట్టాదారు బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లతో రైతు వేదికలో ఈ నెల 26 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు..ఇంతకు ముందు రైతు బంధు డబ్బులు అకౌంట్‌లో పడుతున్న రైతులు దరఖాస్తు చేసుకోనవసరం లేదన్నారు.

దోమ: సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి గ్రామ యువ నాయకుడు శాంతకుమార్ అన్నారు. దోమ మండల పరిధిలోని ఖమ్మం నాచారం, గోన్య నాక్ తండాల్లో జరిగిన గ్రామ సభల్లో వారు మాట్లాడారు. కార్యక్రమంలో మండల సూపరింటెండెంట్ నరేందర్,పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాంతకుమార్, యాదయ్య, అంతిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొనారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

నీటి సరఫరా అభివృద్ధి, కాలనీ పార్కులకు శంకుస్థాపనలు చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి

వికారాబాద్ జనవరి, 24 : ప్రజలకు నిరంతరం సేవ చేయడమే తన కర్తవ్యమని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన వికారాబాద్ జిల్లా గ్రంథాలయ ప్రాంగణంలో రూ. 66.22 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో సీసీ రోడ్లు, పార్కులకు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, రామయ్యగూడ ఎంఐజీలో అమృత్ 2.0 పథకం క్రింద రూ.12 కోట్ల నిధులతో నీటి సరఫరా అభివృద్ధి, కాలనీ పార్కు పనులకు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా రిక్షా కాలనీలో రూ.1.43 కోట్ల వ్యయంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణ పనులకు స్పీకర్ శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల , వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు శ్రీదేవి, స్వాతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, డీఎంహెచ్‌వో వెంకటరవణ, ఆర్డీవో వాసు చంద్ర, పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వికారాబాద్ పట్టణంలో రూ. 80 కోట్ల నిధులతో వివిధ పనులకు భూమి పూజ, శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. టీయూఎఫ్ఐడీసీ పథకం ద్వారా మంజూరైన రూ.66.22 కోట్లతో వివిధ పనులు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రూ.4 కోట్లతో శివారెడ్డి పేట లోని శివ సాగర్ అభివృద్ధి , ఎన్నెంపల్లి జంక్షన్, యన్‌టీఆర్ జంక్షన్, బీజేఆర్ జంక్షన్ , రైల్వే స్టేషన్ ప్రాంతంలోని అంబేడర్క్ జంక్షన్ల అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వికారాబాద్ చుట్టు పక్కల ఔటర్ రింగ్ రోడ్డు, ట్రిబుల్ ఆర్ రోడ్ వంటి అభివృద్ధి పనులు చేస్తామన్నారు. అప్పా జంక్షన్ నుంచి వికారాబాద్ వరకు, వికారాబాద్ నుంచి తాండూరు, కోట్‌పల్లి, సదాశివాపేడ, జహీరాబాద్, పరిగి , కొడంగల్ తదితర ప్రాంతాలకు రోడ్డు అభివృద్ధి పనులు చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ పర్సన్ మంజుల, కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, ఆర్డీవో వాసు చంద్ర, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవాబుపేట, జనవరి24: తెలంగాణ మోడల్ స్కూల్ నవాబుపేటలో 6వ తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ప్రారంభమైనవని ఫిబ్రవరి 28వ తేదీ వరకు అవకాశం ఉందని ప్రిన్సిపాల్ కె.ఎన్. కృష్ణ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఫీజు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూస్ వారికి రూ.125, ఓసీలకు రూ. 200 ఉంటుందని హాల్ టికెట్‌ను ఏప్రిల్ 3వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.

లైసెన్సులు తీసుకోవాలి

కులకచర్ల, జనవరి 24 : కులకచర్ల మార్కెట్ యార్డు పరిధిలో వ్యాపారాలు చేస్తున్న ప్రతి ఒక్కరూ వ్యాపారాలకు లైసెన్సులు తీసుకోవాలని కులకచర్ల మార్కెట్ కమిటి చైర్మన్ బీఎస్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం కులకచర్ల మండల కేంద్రంలో మార్కెట్‌లో వ్యాపారాలు చేస్తున్న వ్యాపారస్తులు కలిసి ఆయనను ఘనంగా సన్మాణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా వారికి గిట్టుబాటు ధరను కల్పించాలని అన్నారు. లైసెన్సులు లేకుండా వ్యాపారాలు చేయరాదని ఇది చట్ట విరుద్ధమని తెలిపారు.

జెండా ఆవిష్కరణలో అంబేద్కర్ ఫొటో పెట్టాలి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న మాల మహానాడు నాయకులు

వికారాబాద్, జనవరి 24 : గణతంత్ర దినోత్సవంలో గాంధీజీ ఫొటోతో పాటు అంబేద్కర్ ఫొటోను పెట్టాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ కోరారు. శుక్రవారం ఈ మేరకు కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల మహానాడు వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనవరి 26 న ఆదివారం జరిగే 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, కార్యాలయాల్లో, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో జాతీయ జెండా ఎగరవేసే సమ యంలో అంబేద్కర్ ఫొటోను పెట్టాలని కోరారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో తప్పనిసరిగా అంబేద్కర్ ఫొటో పెట్టేందుకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఉపాధ్యక్షులు కడుమూరు రాజు, ప్రధాన సలహాదారులు వసంత్ కుమార్, ప్రేమ్ కుమార్, కోశాధికారి బి.రత్నం, పరిగి డివిజన్ ప్రధాన కార్యదర్శి శివ శంకర్, డివిజన్ సలహాదారు పోచయ్య, తిరుమలేశ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డీబీ శీతల్

వికారాబాద్,జనవరి24 : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి డీబీ శీతల్ తెలిపారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సును కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాలికల పట్ల జరుగుతున్న వివక్షత పై విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ డిఫెన్స్ కౌన్సిలర్లు వెంకటేశ్, శ్రీనివాస్, కాలేజీ ప్రిన్సిపాల్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాలికల చదువును తల్లిదండ్రులు ప్రోత్సహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప

పరిగి, జనవరి 24 : బాలికల చదువును తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పరిగి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప సూచించారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పరిగి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప మాట్లాడుతూ ఎలాంటి వ్యత్యాసం చూపకుండా బాలికలను చదివించాలని అన్నారు. బాలికలు తమ కాళ్లపై తాము నిలబడేంత వరకు వారిని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆడపిల్లను భారం అనుకోవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జడ్జి పేర్కొన్నారు. ఇబ్రహీంపూర్ గ్రామంలో మహిళలను గౌరవిస్తూ పురుషులు నిలబడి, మహిళలకు కుర్చీలు ఇవ్వడం మీరిచ్చే గౌరవం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ప్రకాష్‌కుమార్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గౌస్‌పాషా, న్యాయవాదులు శివారెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆడపిల్లలు ఉన్నతస్థాయిలో రాణించాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో వెంకటేశ్వరమ్మ

వికారాబాద్, జనవరి 24 : బాలికలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సీడీపీవో వెంకటేశ్వరమ్మ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని విశ్వభారతీ డిగ్రీ కళాశాలలో ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల అభివృద్ధి కోసం ఎంవీ ఫౌండేషన్ పని చేస్తున్నదన్నారు. గ్రామస్థాయిలో కిశోర బాలిక సంఘాలు, ఉన్నత పాఠశాలలు , జూనియర్ కళాశాల స్థాయిలో జెండర్ కమిటీలను ఏర్పాటు చేసి జెండర్ అసమానతలు తొలగించడంలో భాగంగా విద్య ఒక్కటే మార్గం అనే ఉద్దేశంతో బాలికలను చైతన్యపరచడం అభినందనీయమన్నారు. ఈ అవగాహనతో బాలికలు తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్యను ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమని అభినందించారు. సమాజంలో ఆడపిల్లలకు అనేక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని ఎదుర్కొని ముఖ్యంగా బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు ఎదిరించి పట్టణానికి చదువుకోవడానికి రావడమే గొప్ప విషయమని చెప్పారు. జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (డీసీపీవో)శ్రీకాంత్ మాట్లాడుతూ బాలికల అభివృద్ధిలో భాగంగానే మహిళా శిశు సంక్షేమ శాఖ 1098, 181 టోల్ ఫ్రీ నెంబర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా ఈ నంబర్లకు సమాచారం అందిస్తే రక్షణ కల్పించే ఏర్పాట్లు చూస్తామని తెలిపారు. మనదేశంలో ఎంతోమంది మహిళలు ఉన్నత స్థానాలలో ఉన్నప్పటికీ ఆడపిల్లల పట్ల ఎక్కడో ఒక దగ్గర వివక్షత చూపుతూనే ఉన్నారని చెప్పారు. దీనికి నిదర్శనం మన జిల్లాలో జరుగుతున్న బాల్య వివాహాలే నిదర్శనం అని చెప్పారు. జిల్లాలో బాలికల రక్షణ కోసం వారు చదువులు కొనసాగించేలా చూస్తామని తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, ఎంవీఎఫ్ ప్రతినిధులు శ్రీనివాస్ , ఆశాలత, మహిళా శిశు సంక్షేమ శాఖ జెండర్ విభాగం ప్రతినిధులు వరలక్ష్మీ , రాందాస్, బాబు , తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య రాష్ట్ర నాయకులు కృప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

తాండూరు రూరల్, జనవరి 24 : ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను నాణ్యమైన విద్యతోపాటు సుచి, రుచికరమైన భోజనం అందుతోందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం తాండూరు మండలం, సంగంకలాన్ గ్రామ పాఠశాలను పరిశీలించి, విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ తల్లిదండ్రులు ప్రభుత్వ బడులకు పిల్లలను పంపించాలని సూచించారు. విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యా యులు నిబద్ధతతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వప్రసాద్, హెచ్ఎం ఉన్నారు.

చిన్న పిల్లల్లో వచ్చే లోపాలను, వైకల్యాలను

ప్రాథమిక దశలోనే గుర్తించాలి

వైకల్యం గుర్తించే కిట్లను అందజేస్తున్న ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి

వికారాబాద్, జనవరి 24 : చిన్న పిల్లల్లో వచ్చే లోపాలను, వైకల్యాలను వైద్యులు ప్రాథమిక దశలోనే గుర్తించాలని ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి సూచించారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని మహావీర్ మెడికల్ కళాశాలలోని ఆడిటోరియంలో పిల్లల్లో పెరుగుదల లోపం, వైకల్యాలు వంటి వాటిని నివారించేందుకు వైద్యాధికారులకు, వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ట్రైనీ కలెక్టర్ సందర్శించారు. వైద్యాధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి వెంకటరమణ మాట్లాడుతూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్ విత్ ఇంటలెక్చువల్ డిజబులిటీస్ (మేదో వైకల్యం ఉన్న వ్యక్తుల సాధికారత కోసం జాతీయ సంస్థ) సికింద్రాబాద్ వారి సమన్వయంతో శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. వికారాబాద్ డివిజన్ పరిధిలోని మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు , అంగన్వాడీ టీచర్లకు సున్నా నుంచి ఆరు సంవత్సరాల వయస్సు లోపు పిల్లలలో పెరుగుదల లోపం , వైకల్యాలను ప్రాథమిక దశలోనే గుర్తించాలన్నారు. అనంతరం శిక్షకుడు డాక్టర్ ఋషికేశ్ దేశ్ పాండే , డాక్టర్ గౌతమ్ రాజ్ లు మాట్లాడుతూ చిన్నపిల్లలలో ఉండే పెరుగుదల లోపాలు, అంగవైకల్యం, అటిజం, వినికిడి లోపం, మానసిక వైకల్యం, బుద్ధి మాంద్యం వంటి లోపాలను పిల్లలలో ప్రాథమిక దశలోనే గుర్తించి తగు వైద్య సహాయం అందించినట్లయితే వారు సాధారణ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేసిన వాళ్లమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ ప్రవీణ్, డిప్యూటీ డెమో శ్రీనివాసులు, డీపీహెచ్ ఎన్‌వో చండీశ్వరి, హెల్త్ ఎడ్యుకేటర్ రజిత పాల్గొన్నారు.

అన్ని రంగాలోనూ రాణించాలి..

కులకచర్ల, జనవరి 24 : విద్యార్థునులు అన్ని రంగాల్లో రాణించాలని కులకచర్ల కస్తూర్బాగాంధీ పాఠశాల ఎస్‌వో దేవి అన్నారు. శుక్రవారం కులకచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని జరుపుతున్నారు. నేటి సమాజంలో చదువు అత్యంత ముఖ్యమైనదని చదువుకున్న ప్రతి మహిళ ఏరంగంలోనైనా విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైట్ యూనిఫామ్స్ పంపిణీ

కులకచర్ల, జనవరి 24 : పేద విద్యార్థులకు తమ సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని వాసవి క్లబ్ జిల్లా ఇన్‌చార్జి ఎలుకుర్తి శ్రీనివాసులు, వాసవి క్లబ్ షాద్‌నగర్ పట్టణ అధ్యక్షులు కల్వ మాణిక్యం అన్నారు. శుక్రవారం కులకచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాలలో 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వైట్ దుస్తులను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాండురం గయ్య, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి కొవ్వూరి నవీన్, కోశాధికారి గుబ్బ శ్రీనివాసులు, పెద్ది రామ్మోహన్, గుడపల్లి వెంకటరమణ, తాటి విజయ్‌కుమార్, శ్రీనివా సులు, గుబ్బ రాఘవేందర్, బాలచంద్రయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మార్కెటింగ్ మిత్రులకు సువర్ణావకాశం
JB INFRA GROUP
JB PRISTINE CITY
గత 24 సం॥లుగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఎంతో ఖ్యాతి చెందిన JB's Infra Group వారి JB Pristine City గ్రూపు 150 ఎకరాలలో వికారాబాద్‌లో విస్తరించనున్న ప్రాజెక్ట్‌కు మార్కెటింగ్ సిబ్బంది, మార్కెటింగ్ లీడర్స్ కావలెను.
Corporate Office:
2nd Floor, Plot No.276, Snehitha Hills, Phase-I, APPA Junction, Hyd.
Ph: 9618972347/ 8187870840
www.jbinfragroup.com, jbwesternproject@gmail.com

ట్రాఫిక్ నిబంధనలపై

అవగాహన

ధారూరు,జనవరి 24: మండల పరిధిలోని వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను, సీట్‌బెల్టు తప్పనిసరిగా ధరించాలని ధారూరు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ధారూరు మండల కేంద్రంలో ధారూరు పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ధారూరు బస్టాండ్ నుంచి మసీదు వరకు వాహనాల డ్రైవర్లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ధారూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన సమావేశంలో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

'పది'లో మంచి ఫలితాలు సాధించాలి

విద్యార్థులకు మోడల్ పేపర్లను అందజేస్తున్న ఎంఐఎం ఎమ్మెల్యే ముబీన్

వికారాబాద్, జనవరి 24 : విద్యార్థులు బాగా చదువుకొని ఉన్న స్థాయికి చేరుకోవాలని బహుదూర్‌పురా ఎమ్మెల్యే మహమ్మద్ ముబీన్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలోని 10 వ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ ను ఏంఐఎం పట్టణ అధ్యక్షుడు ఉస్మాన్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముబీన్ మాట్లాడుతూ... విద్యార్థులు మోడల్ పేపర్స్ ను బాగా చదివితే 10వ తరగతి లో మంచి ర్యాంక్ సాధించవచ్చునన్నారు. ఉపాధ్యాయుల సలహా సూచనలు పాటించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఉర్దూ మీడియం విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. అనంతరం వికారాబాద్ ఏంఐఎం కార్యాలయంలో టౌన్ కమిటీ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏంఐఎం నాయకులు షరీఫ్, ధారూర్ మండల అధ్యక్షుడు ఖురేషి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ ఇబ్రహీంపట్నం/మహేశ్వరం } 80966 77668 : 80966 77962